## మూడవ పాఠం
## الدرس الثالث

### మలమూత్ర విసర్జన
### قضاء الحاجة

### మలమూత్ర విసర్జన పద్ధతులు

మలమూత్ర విసర్జన పద్ధతులు ఈ క్రింది విధంగా ఉన్నాయిః

1- మరుగుదొడ్డిలో ఎడమ కాలుతో ప్రవేశిస్తూ, ప్రవేశముకు ముందే అనాలి: బిస్మిల్లాహి అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మినల్ ఖుబుసి వల్ ఖబాఇసి

بسم الله اَللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْخُبُثِ وَالْخَبَائِثِ

(అల్లాహ్ పేరుతో, ఓ అల్లాహ్ నేను దుష్ట జిన్నాతు స్త్రీ పురుషుల నుండి నీ శరణు జొచ్చుచున్నాను). (బుఖారి 142, ముస్లిం 375).

మరుగుదొడ్డి నుండి కుడి కాలు ముందు వేస్తూ బయటకు వచ్చి అనాలి: గుఫ్రానక غُفْرَانَكَ నీ మన్నింపుకై అర్థిస్తున్నాను. (తిర్మిజి 7).

2- అల్లాహ్ పేరుగల ఏ వస్తువూ మరుగుదొడ్డిలోకి తీసుకెళ్ళకూడదు. కాని దాన్ని తీసి పెట్టడంలో ఏదైనా నష్టం ఉంటే వెంట తీసుకెళ్ళవచ్చును.

3- ఎడారి ప్రదేశంలో కాలకృత్యాలు తీర్చుకునేటప్పుడు ఖిబ్లా వైపున ముఖము, వీపు పెట్టి కూర్చోకూడదు. నాలుగు గోడల మధ్యలో ఉన్నప్పుడు ఏలాంటి పాపం లేదు. అయినా మంచిది కాదు.

4- కాలకృత్యాలు తీర్చుకునేటప్పుడు ప్రజల చూపులకు దూరంగా పోవాలి. ఇందులో ఏ కొంచమైనా అశ్రద్ధ వహించకూడదు. నాభి నుండి మోకాళ్ళ వరకు పురుషులు కప్పి ఉంచుట తప్పనిసరి. స్త్రీ తన పూర్తి శరీరాన్ని.

5- శరీరం లేక దుస్తులపై మలమూత్ర తుంపరులు పడకుండా జాగ్రత్త వహించాలి.

6- మలమూత్ర విసర్జన తరువాత నీటితో శుభ్రం చేసుకోవాలి. నీళ్ళు లేనప్పుడు నజాసత్ మర్కలను దూరము చేయుటకు రాళ్ళు, టిష్యు (కాగితము) లాంటివి ఉపయోగించవచ్చును. పరిశుభ్రత కొరకు ఎడమ చెయ్యి మాత్రమే ఉపయోగించాలి.